వాడవాడలా.. జగనన్న నువ్వే మా భవిష్యత్తు

- ప్రతి ఇంటికి వెళుతూ సంక్షేమం వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- పథకాలను తెలియజేస్తూ.. అభివృద్ధిని వివరిస్తూ ముందుకు
- పాల్గొన్న పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు

రాయచోటి టౌన్ (వీరబల్లి) : అర్హత ఒక్కటే ప్రమాణికంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం వీరబల్లి మండలం సంగంవాండ్లపల్లెలో నిర్వహించిన జగనన్నే.. మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. సంగంవాడ్లపల్లె సర్పంచ్ కృష్ణయ్య (స్వామి), మండల జేసీఎస్ కన్వీనర్ ముకుందపురం నరేష్‌కుమార్, జెడ్పీటీసీ శివరాం, ఎంపీటీసీలు ఆంజనేయులు, సీతారామరాజు, పెద్దవీడు సొసైటీ అధ్యక్షుడు అమరనాథరెడ్డి, సత్యానారాయణరెడ్డి, రెడ్డెయ్య నాయుడు, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన – కొరముట్ల

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం బాలిరెడ్డిపల్లె గ్రామంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డిలు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబునాయుడు హయాంలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అభివృద్ధి కుంటుపడిందని, నేడు జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ జి.సుధాకర్ రాజు, స్థానిక నాయకులు బాబురెడ్డి, సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, ప్రజలు పాల్గొన్నారు.

గోవిందంపల్లిలో..

గోవిందంపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు సురేంద్రరాజు, ఎంపీటీసీ రమేష్ రాజుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ఆరా తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ అమరేశ్వర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముస్తాక్, సచివాలయ మండల కన్వీనర్ హరినాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పయ్యరాజుపేట పంచాయతీలో వారు స్థానికులతో కలిసి జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వైఎస్సార్‌సీపీ చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అప్పయ్యరాజుపేట గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



రాజంపేట రూరల్: బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాయచోటిలో..

రాయచోటి అర్బన్ : మున్సిపల్ పరిధిలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం జోరుగా సాగుతోంది. రాయచోటి పట్టణంలో కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్‌లతో పాటు 34 మంది కౌన్సిలర్‌లు, కో–ఆప్షన్ సభ్యులు పురవీధులలో తిరుగుతున్నారు. వలంటీర్‌లు, గృహసారథులు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలను వెంటబెట్టుకుని వీధులలో తిరుగుతూ ఇంటింటికి వెళ్లి జగనన్న నువ్వే మా భవిష్యత్తు పేరుతో ముద్రించిన స్టిక్కర్‌లు అంటిస్తూ కరపత్రాలు అందజేస్తున్నారు. జగనన్నకు అండగా నిలుద్దామంటూ కోరుతున్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లబ్ధిదారులకు ప్రభుత్వం చేసిన మేలు గురించి తెలియజేస్తే చాలు అని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుట్టపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర పోస్టర్లను వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర క్యాదర్శి, గుట్టపల్లె సర్పంచ్ చిదంబరంరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ వడ్డివెంకట్రమణారెడిల్లతో కలిసి స్టిక్కర్లను అతికించారు. అలానే పోతువాండ్లపల్లెలో పార్టీ కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని సిద్దవటం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా తెలిపారు. మండల కేంద్రంలోని ఎగువపేటలో శనివారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించి కుటుంబ సభ్యుల సమ్మతితో స్టిక్కర్‌లను ఇంటి గుమ్మాలకు అంటించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఖాజా పీరా, మాజీ సర్పంచ్ రమణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు అతికారి ప్రసాద్, కె. వినోద్ కుమార్, బత్తెన వెంకటయ్య, మునెయ్య, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : జగనన్నే మా నమ్మకమని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ స్టిక్కర్లను అతికిస్తూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ అలీఖాన్, సర్పంచ్ నజీర్ అహమ్మద్, కో–ఆప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ అంజనప్ప, ఎంపీటీసీ రమేష్, నాయకులు శారుల్లా, బుర్హాన్‌ఖాన్, ఏకా, సుగతుల్లా, సజాదు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంజీపురంలో..

రాజంపేట రూరల్ : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని మదనగోపాలపురం (ఎంజీ పురం) పంచాయతీలో ఇసుకపల్లి గ్రామం చక్రధరకాలనీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొండూరు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. జేసీఎస్ రాజంపేట రూరల్ ఇంచార్జీ వెలగచెర్ల గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చొప్పా ఎల్లారెడ్డి, కొండూరు విశ్వనాథరాజు, డి. భాస్కర్‌రాజు, హెచ్.ఉమామహేశ్వర రెడ్డి, దాసరి పెంచలయ్య, బొల్లినేని రామ్మోహన్ నాయుడు, ఎంపీటీసీ మధుబాబు, మాజీ ఎంపీటీసీ రెడ్డయ్య, ఉప సర్పంచ్ రుద్రరాజు, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలున్నారు.



సంబేపల్లె: గుట్టపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అందజేస్తున్న దృశ్యం

బి.యర్రగుడి గ్రామంలో..

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి మండలం, బి యర్రగుడి గ్రామ పంచాయతీ, టీపీ నాగిరెడ్డిగారిపల్లె హరిజనవాడలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి వారికి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాల గురించి ప్రజాభిప్రాయ సేకరణ, సలహాలు, సూచనలు అడగటంతోపాటు ప్రభుత్వం పట్ల జనాదరణ కలిపించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ మల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, శివకుమార్, గృహసారథులు మహేంద్ర, పృథ్వీ, వలంటీర్లు శిరీషా, భాస్కర్, బుజ్జి బాబు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : మండల పరిధిలోని తూముకుంట, గరుగుపల్లె, పందికుంట, గుండ్లచెరువు, వెలిగల్లు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులున్నారు. ప్రతి ఇంటా ప్రజా మద్దతు కోసం సచివాలయ కన్వీనర్లు అడిగిన ప్రశ్నలకు ప్రజల నుంచి సానుకూలంగా సమాధానాలు లభించాయి.



ఓబులవారిపల్లె: ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సాయికిషోర్ రెడ్డిలు



చిన్నమండెం: పాల్గొన్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి

క్లుప్తంగా

ఎండలో బయటకు వెళ్లవద్దు



మాట్లాడుతున్న ఎంపీహెచ్‌ఏ విశ్వనాథరెడ్డి

రాయచోటి అర్బన్ : పిల్లలు, పెద్దలు ఎండలో బయటకు వెళ్లవద్దని, వడదెబ్బకు గురికావద్దని యండపల్లె పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఏ వై.విశ్వనాథ రెడ్డి అన్నారు. శనివారం మాధవరం ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని రెడ్డివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎండలో ఎక్కువగా తిరిగితే శరీరంలో నీటి శాతం తగ్గి వడదెబ్బకు గురవుతారన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమను తాము కాపాడుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సీహెచ్‌ఓ శిరోమణి, సచివాలయం ఏఎస్ఎం గీతాంజలి, పాఠశాల ఉపాధ్యాయురాలు సునిత, ఆశ కార్యకర్త అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహిస్తున్నాం



ఎస్ఐతో సంభాషిస్తున్న ఎంఈఓ శంకరయ్య

సిద్దవటం : 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖాధికారి శంకరయ్య తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రంలో సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఇంగ్లీష్ పరీక్షకు ఏ సెంటర్‌లో 170మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరయ్యారని, బి సెంటర్లో 140 మంది విద్యార్థులు ఇద్దరు గైర్హాజరయ్యారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ తులసీ నాగప్రసాద్ 144 సెక్షన్ నిర్వహించారు.

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి



తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మేడా

రాయచోటి టౌన్ (వీరబల్లి) : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం వీరబల్లి మండల పరిధిలోని గ్రందేవాండ్లపల్లెలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు ఆయనకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం ఆయన ప్రజలతో కలసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి, సర్పంచ్ స్వామి, తాటిగుంట సర్పంచ్ గోపినాథరెడ్డి, సర్పంచ్ నేతి ఆంజనేయులు, ముకుందపురం నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

లక్కిరెడ్డిపల్లె : మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రిటైర్డ్ ఉద్యోగి మోదీన్ సాబ్ పెద్దకర్మకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి హాజరై మృతుని చిత్రపటానికి పుష్పగుచ్ఛంతో సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, సయ్యద్ మీరు, శివశంకర్‌రెడ్డి, చాన్ బాషా, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకరంబాడి సుందరాచారి వర్ధంతి

వాల్మీకిపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గేయరచయిత బంకించంద్ర ఛటర్జీల వర్ధంతిని శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గండబోయనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో రచయితల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేవీవీ అధ్యక్షుడు ప్రభుచరణ్ మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి, బంకించంద్ర ఛటర్జీల సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ములకలచెరువు : అక్రమంగా విక్రయిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని ఒక మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌడసముద్రంకు చెందిన వి. శివలక్ష్మి (35) మద్యం విక్రయిస్తుండగా ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో 20 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని నిందితురాలిని రిమాండ్‌కు తరలించామన్నారు.

నేటి నుంచి గంగమ్మ జాతర

కురబలకోట : తెట్టు పాలేటి గంగమ్మ జాతర ఆదివారం సాయంత్రం ప్రారంభమవుతుందని సర్పంచ్ మనోహర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పూజారి అంజి తెలిపారు.

మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె : అభాగ్య పిల్లలు, తల్లిదండ్రి లేని పిల్లలు మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి తెలిపారు. శనివారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తల్లిదండ్రులు మరణించి అనాథలుగా ఉంటూ పోషణకు దూరంగా ఉన్న పిల్లలు, తల్లి వితంతువు, విడాకులు తీసుకున్న అలాంటి వారి పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధికి గురైే పిల్లలు అనాథలుగా ఉంటే వారు అర్హులన్నారు. ఇలాంటి పిల్లలకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 4 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అనాథ పిల్లలు, బాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 15వ తేదీలోపు పూర్తి చేసిన దరఖాస్తులను ఆయా గ్రామ సచివాలయంలోని మహిళా పోలీసులకు అందించాలన్నారు.

ముగిసిన రాములోరి ఉత్సవాలు



ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న యువకులు

రాజంపేట టౌన్ : తొమ్మిది రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన శ్రీరామనవమి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. తొమ్మిదవ రోజు అనేక ప్రాంతాల్లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా కల్యాణం అనంతరం చేపట్టే ఉత్సవమూర్తులను ఊరేగించడం, వసంతోత్సవ కార్యక్రమాలు వివిధ ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు, వసంతోత్సవ కార్యక్రమాల సందడి కనిపించింది. యువతీయువకులు, చిన్నారులు, పెద్దలు గ్రామోత్సవంలో పాల్గొనఆరు. ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసులు ప్రత్యేక బందోబస్తు కల్పించారు.

అన్నదానం

రామాపురం : అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణానికి చెందిన కీ.శే. సి.లక్ష్మిపతి 15 వర్ధంతి సందర్భంగా భార్య కృష్ణకుమారి ఆర్థికసౌజన్యంతో మండల పరిధిలోని బండపల్లె ప్రేమాలయంలోని వృద్ధులకు అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ మహమ్మద్, ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, రవితేజ, మీన, లక్ష్మిప్రత్యూష, శ్రీహరి, యాక్షిత్, జ్యోతి, యశ్వంత్, శ్రీకాంత్, సుబ్బయ్య, వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : నిరుద్యోగులకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో 5 వేల ఉద్యోగాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని నిర్ణయించుకున్నట్టు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన రాజంపేటలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ జాబ్ మేళా ఉంటుందని తెలియజేశారు. చదువుకున్న వారు గ్రామాలకే పరిమితం కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ మేళా ఏర్పాటు చేశామన్నారు. ఈ జాబ్‌మేళాలో ఎంపికైన వారికి తిరుపతి, కడప, హైదరాబాద్, చెన్నై ప్రాంతాలలో 20వేల నుంచి 4 లక్షల వరకు జీతాలు ఉంటాయన్నారు. జాబ్ మేళాలో రిలయన్స్, డెలాయిట్, అమెజాన్, సామ్‌సంగ్, టెక్సల్, టాటా టెక్ స్కేలింగ్ వంటి దిగ్గజాలు పాల్గొంటాయన్నారు. ప్రతి ఒక్కరూ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డి, సీడీ నాగేంద్ర, సుధాకర్‌రాజు, సీహెచ్.రమేష్, మండల నాగేంద్ర, రామక్రిష్ణ, సుబ్రమణ్యంరాజు, హరిక్రిష్ణారెడ్డి, శ్రీరామ్ వినోద్, రౌఫ్, రాజేంద్ర, రమణారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా ప్రాంగణంలో చురుగ్గా అభివృద్ధి పనులు

రాయచోటి అర్బన్ : ఈద్గా ప్రాంగణలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహాయ, సహకారాలతో, ఎంపీ మిథున్ రెడ్డి మంజూరు చేసిన నిధులు రూ. 28 లక్షలతో పనులు ప్రారంభమయ్యాయి. ఈద్గాలో జరుగుతున్న పనులను వైఎస్ఆర్‌సిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్ పర్యవేక్షిస్తున్నాడు. రంజాన్ రోజు నిర్వహించే ప్రార్థనలకు ఈద్గా మైదానం ముస్తాబవుతోంది. రాయచోటి ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం, కొట్టుకుపోయిన కల్వర్టు పునర్నిర్మాణం కోసం కొద్ది నెలల క్రితం రూ.18 లక్షల నిధులు మంజూరు చేశారు. పనులు చురుకుగా సాగి ముగింపుదశకు చేరుకున్నాయి. ప్రహరీ గోడకు రంగులు వేసే కార్యక్రమం కూడా చివరి దశలో ఉంది. అలాగే వజూఖానా నిర్మాణం కోసం మరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. వజూఖానా నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఈద్గా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్ తెలిపారు. ఈద్గా మైదానం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి, ఎంపీ మిథున్‌రెడ్డికి పట్టణంలోని ముస్లిం, మైనార్టీలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



పనులు పూర్తయిన ఈద్గా ప్రహరీ గోడ, ముఖద్వారం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



సంబేపల్లె: అలంకరణలో వేంకటేశ్వరుడు



పెనగలూరు: పూజలందుకుంటున్న వేణుగోపాలస్వామి

పెనగలూరు : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి చంద్రశేఖర్ శర్మ, గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్యలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

సంబేపల్లె : మండలంలోని అడవికమ్మపల్లె గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్‌మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు పూజాది క్రతువులను నిర్వహించారు. భక్తులు నిబంధనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తాదులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె పంచాయతీ జల్లావాండ్లపల్లె గ్రామంలోని శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో మూలవిరాట్‌మూర్తిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అభిషేకాలు, అర్చనలు చేశారు.

నేడు హనుమాన్ శోభాయాత్ర

కడప కల్చరల్ : స్థానిక హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. అందులో భాగంగా మధ్యాహ్నం 3.00 గంటలకు మున్సిపల్ మైదానంలోని శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయం వద్దనుంచి హిందువుల బైక్ ర్యాలీ ప్రారంభం కానుంది. అక్కడ బయలుదేరే ర్యాలీ అప్సర సర్కిల్, కొత్త బస్టాండు, మహవీర్ సర్కిల్, ఎర్రముక్కపల్లె, కోటిరెడ్డిసర్కిల్, ఏడురోడ్ల మీదుగా పాత బస్టాండులోని శ్రీ గాలిదేవర ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరనుంది.

పోస్టర్ల ఆవిష్కరణ

కడప ఎడ్యుకేషన్ : రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్రస్థాయి నాయకత్వ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కోరారు. రాష్ట్రస్థాయి న్యాయకత్వ శిక్షణా తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం బ్రహ్మంగారిమఠం జెడ్పీటీసీ రామగోవిందరెడ్డి కడపలోని తన స్వగృహంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. మే నెల 24, 27 తేదీలలో కడప నగరంలో జరిగే ఈ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని అన్నారు. ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

కడప కార్పొరేషన్ : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ (30 రోజులు), జ్యూట్ బ్యాగ్స్ తయారీ (13రోజులు) కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18–45 ఏళ్లలోపు వయసు కలిగిన గ్రామీణ ప్రాంత మహిళలు ఈ కోర్సులకు అర్హులన్నారు. ఈనెల 19వ తేది నుంచి శిక్షణ ప్రారంభం కానుందన్నారు. వివరాలకు 9440905478, 6302833548 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

మూల్యాంకన కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

కడప ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలో త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్ష మూల్యాంకన కేంద్రంలో టీచర్లకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. ఈ విషయమై శనివారం డీఈఓ రాఘవరెడ్డిని తమ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వారిని మూల్యాంకన విధులనుంచి మినహాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఖాదర్‌బాష, గురవయ్య, సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే పార్టీకి రాజీనామా

- జనసేన నాయకుడి వ్యాఖ్యలను ఖండించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి

రైల్వేకోడూరు : బస్‌షెల్టర్ నిర్మాణంలో తాను ఎటువంటి అవినీతికి పాల్పడలేదంటూ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలో నిర్మిస్తున్న బస్‌షెల్టర్ నిర్మాణంలో తను అవినీతి చేసినట్టు నిరూపిస్తే మా పార్టీకి రాజీనామా చేస్తానని లేదంటే నువ్వు నీ జనసేన పార్టీకి రాజీనామా చేసే దమ్ముందా అని జనసేన నాయకుడు తాతంశెట్టి నాగేంద్రకు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి సవాల్ విసిరారు. తనపై నాగేంద్ర చేసిన చేసిన చౌకబారు విమర్శలను ఖండించారు. తన స్వంత నిధులతో నిర్మిస్తే ఏపీఎండీసీకి చెందిన డబ్బుతో కట్టినట్టు నాగేంద్ర మాట్లాడటం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన కుటుంబం ఎప్పుడూ ప్రజాసేవకు ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. త్వరలోనే కోటి రుపాయల సొంత నిధులతో ఈద్గాను నిర్మించబోతున్నానని, అలాగే కుక్కలదొడ్డి నుంచి అన్నమయ్య కాలిబాటను తిరుమలకు పోయే భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కుక్కలదొడ్డిలో కోటి రూపాయలతో ధర్మసత్రాన్ని నిర్మిస్తానని తెలియజేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన నాగేంద్రపై పరువునష్టం దావా వేస్తున్నట్టు చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయానికి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు రైల్వేకోడూరు మండలంను జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

వైభవంగా సీతారాముల కల్యాణం

రాజంపేట రూరల్ : శ్రీ రామనవమి వేడుకలలో భాగంగా మండల పరిధిలోని మదన గోపాలపురం గ్రామ పంచాయతీలోని చక్రధారుల కాలనీలో శనివారం శ్రీరామనవమి ఏక బ్రహ్మోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రుల మూలమూర్తులకు తదుపరి ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. తదనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక ఆసనంపై కొలువుదీర్చారు. తదనంతరం వేదమంత్రాలతో వేద పండితులు శాస్త్రోత్తకంగా కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి దేవదేవరిలకు గ్రామోత్సవం నిర్వహించారు.

ఏకాంతసేవ అవతారంలో శ్రీరామచంద్రుడు

నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్న శ్రీరామ నవమి వేడుకలు శనివారం 10వ రోజుకు చేరుకున్నాయి. శ్రీ మహావిష్ణువుకు నేడు ప్రీతికరమైన వారం కావడంతో వేడుకగా కల్యాణాలు, గ్రామోత్సవాలు నిర్వహించుకున్నారు. శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మండల పరిధిలోని భువనగిరిపల్లెలో 10 రోజు ఏకాంతసేవ అలంకారంలో సీతారాములను ప్రత్యేకంగా కొలువుదీర్చి అలంకరించారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండల పరిధిలోని ఆర్.గొల్లపల్లిలో శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ సీతారాముల కల్యాణం గండికోట విజయశేఖర్‌రెడ్డి, సంధ్య దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల కల్యాణంలో సుమారు 400 మంది భక్తులు పాల్గొని కనుల పండువగా తిలకించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు విజయశేఖర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజామున సీతారామ ఉత్సవ మూలవిరాట్‌లను గ్రామ పురవీధులలో బాణసంచా పేలుళ్ల, మంగళవాయిద్యాలు మధ్య ఘనంగా ఊరేగించారు.



పుల్లంపేట: కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

జెడ్పీటీసీ గడికోట ఆధ్వర్యంలో..

నందలూరు(రాజంపేట) : తమ స్వగ్రామమైన నల్లతిమ్మాయపల్లెలో జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శనివారం సీతారామకల్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై తీసుకొచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కల్యాణం చూసేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

వాల్మీకిపురం : దళితులపై దాడులను అరికట్టాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణానికి చెందిన జయరాంపై జరిగిన దాడికి నిరసనగా స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద శనివారం ధర్నా చేశారు. ఇన్‌చార్జ్ సీఐ నాగేంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిపై ఎస్‌సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామని తెలపడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమలో సుధాకర్, చంద్రయ్య, రవీంద్ర, ప్రేమ్ కుమార్, యర్రయ్య, రెడ్డిశేఖర్, వెంకటరమణ, శేషాద్రి, మూస్తూరి పాల్గొన్నారు.